## పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన కుడా ఛైర్మన్..

ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు..



2


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

# వరంగల్

హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం

గురువారం 27,ఫిబ్రవరి, 2025 www.prajajyothinews.com పేజీలు : 9


# పోలింగ్ సిబ్బంది, సామాగ్రి పోలింగ్ కేంద్రాలకు తరలింపు..

## జిల్లాలో 24 పోలింగ్ సెంటర్లు

2

### సిబ్బందికి సూచనలు చేసిన కలెక్టర్



**హనుమకొండ జిల్లా ప్రతినిధి : ఫిబ్రవరి 26,ప్రజా జ్యోతి.**

స్థానిక కాకతీయ డిగ్రీ కాలేజ్ గ్రౌండ్స్ ఆవరణంలో వరంగల్ -ఖమ్మం- నల్గొండ టీచర్స్ ఎమ్మెల్సీ, మరియు మెదక్ - నిజామాబాద్ ఆదిలాబాద్- కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ మెటీరియల్ పంపిణీ ప్రక్రియను జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య పరిశీలిస్తూ, సిబ్బందికి తగు సూచనలు చేశారు . అనంతరం కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ రూట్ ఆఫీసర్లు, జోనల్ ఆఫీసర్లు ,పిఓ లు, ఏపీవోలు, మైక్రో అబ్జర్వర్స్ ఎన్నికలను సక్రమంగా ఎలాంటి పొరపాట్లు లేకుండా సజావుగా నిర్వహించాలని తెలిపారు. పోలింగ్ అనంతరం పోలింగ్ బాక్స్ లను జాగ్రత్తగా సీల్ చేయాలని సూచించారు. ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే జోనల్ అధికారిని సంప్రదించవలసిందిగా తెలియజేశారు.





# హర హర శంభో శివ శివ శంభో

## శివనామస్మరణతో భక్తులు

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి....**

మహాశివరాత్రి సందర్భంగా మండల వ్యాప్తంగా బుధవారం శివాలయాల్లో శివనామ స్మరణ మారు మోగింది. తెల్లవారుజాము నుండే ప్రజలు పెద్ద ఎత్తున మంగళ స్నానాలు ఆచరించి నూతన వస్త్రాలు ధరించి శివాలయాలకు పోటెత్తారు. మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని ఉదయం అభిషేకములు, సాయంత్రం 6..50 నిమిషాలకు శివపార్వతుల కళ్యాణ మహెూత్సవం, రాత్రి 12 గంటలకు లింగోద్భవ కాలం మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. మండల పరిధిలోని కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి దేవాలయంలో,ముత్తారం త్రికుటేశ్వరలయం ,వంగర కైలాస క్షేత్రంలో , ముల్కనూర్ తదితర గ్రామాలలో ని ఆలయాలలో వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులతో పోటెత్తారు. హర హర శంభో అంటూ భక్తులు శివ నామాన్ని పదేపదే స్మరించారు. మహాశివరాత్రి శు భాకాంక్షలు తెలుపుతూ రాజకీయ నాయకులు సామాజికవేత్తలు పలువురు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

వివరాలు2లో..

# ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్ సత్య శారద

- వాహనాల్లో పోలింగ్ సామగ్రితో పోలింగ్ కేంద్రాలకు తరలిన సిబ్బంది
- అన్ని కేంద్రాల్లో పటిష్ట భద్రత
- ఉ.8గం. నుండి సా.4 గం. వరకు పోలింగ్
- పోలింగ్ కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి




**వరంగల్ సిటీ, ఫిబ్రవరి26 (ప్రజాజ్యోతి):**

వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద బుధవారం సందర్శించారు. వరంగల్ కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో ఎన్నికల సామాగ్రి పంపిణీ తీరుతెన్నులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి కేంద్రంలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తాగునీటి వసతి, భోజన వసతి, షామియానాలు ఇతర అన్ని వసతులు ఏర్పాటు చేయగా, పీ.ఓ, ఓ.పీ.ఓలతో కూడిన బృందాలన్నీ హాజరయ్యాయా లేదా అని కలెక్టర్ ఆరా తీశారు. బ్యాలెట్ పద్ధతి ద్వారా పోలింగ్ ప్రక్రియను జరిపించాల్సిన తీరు గురించి, వెంట తీసుకెళ్లాల్సిన బ్యాలెట్ పత్రాలు, పోలింగ్ సామాగ్రి గురించి ప్రయోగాత్మకంగా వివరిస్తున్న తీరును గమనించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ఎన్నికల విధులు నిర్వహించడానికి పంపిణీ కేంద్రానికి వచ్చిన పిఓ, ఓపిఓ, మైక్రో అబ్జర్వర్లు, అధికారులు పోలింగ్ లో ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్టు ప్రకారం ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా జాగ్రత్తగా పరిశీలించుకోవాలని కలెక్టర్ హితవు పలికారు.

వివరాలు2లో..

# పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన కుడా చైర్మన్..



**హనుమకొండ జిల్లా ప్రతినిధి : ఫిబ్రవరి 26,ప్రజా జ్యోతి :**
మహాశివరాత్రిని పురస్కరించుకొని ఉమ్మడి జిల్లాలలోని ప్రముఖ శైవక్షేత్రాలైన చారిత్రాత్మక వెయ్యి స్థంభముల దేవాలయం, హనుమకొండలోని సిద్ధేశ్వర ఆలయం, మడికొండలో దక్షిణ కాశీగా పేరొందిన మెట్టుగుట్ట శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి దేవాలయం,పరకాల పట్టణంలోని శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవాలయం, ఆత్మకూరు లోని పంచకూట శివాలయం, సంగెంలోని సంఘామేశ్వర స్వామి దేవాలయం, కుంటపల్లి రామలింగేశ్వర దేవాలయాన్ని, చింతలపల్లి మరియు కాట్రపెల్లి శివాలయాలను ఈరోజు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్, పూజారులు స్వాగతం పలికారు. శివరాత్రి రోజున భక్తి శ్రద్ధలతో శివనామం జపిస్తూ చేపట్టే ఉపవాస దీక్షలు, రాత్రి జాగరణ, పూజలు, అభిషేకాలు వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రతి ఒక్కరిలో ఆత్మశుద్ధిని, పరివర్తనను కలిగిస్తాయని అన్నారు. ప్రజలు భక్తిశ్రద్ధలతో శివరాత్రి పండుగను జరుపుకోవాలని ఈసందర్భంగా ఆకాంక్షించారు.

# హర హర శంభో శివ శివ శంభో

## శివనామస్మరణతో భక్తులు

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి....**
మహాశివరాత్రి సందర్భంగా మండల వ్యాప్తంగా బుధవారం శివాలయాల్లో శివనామ స్మరణ మారు మోగింది. తెల్లవారుజాము నుండే ప్రజలు పెద్ద ఎత్తున మంగళ స్నానాలు ఆచరించి నూతన వస్త్రాలు ధరించి శివాలయాలకు పోటెత్తారు. మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని ఉదయం అభిషేకములు, సాయంత్రం 6..50 నిమిషాలకు శివపార్వతుల కళ్యాణ మహెూత్సవం, రాత్రి 12 గంటలకు లింగోద్భవ కాలం మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. మండల పరిధిలోని కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి దేవాలయంలో,ముత్తారం త్రికుటేశ్వరలయం ,వంగర కైలాస క్షేత్రంలో , ముల్కనూర్ తదితర గ్రామాలలో ని ఆలయాలలో వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులతో పోటెత్తారు. హర హర శంభో అంటూ భక్తులు శివ నామాన్ని పదేపదే స్మరించారు. మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలుపుతూ రాజకీయ నాయకులు సామాజికవేత్తలు పలువురు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. శివాలయాల్లో ఈరోజు తెల్లవారుజాము వరకు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారని జాగారాలు కొనసాగుతాయని అర్చక స్వాములు తెలిపారు. ప్రజలకు తీర్థప్రసాదాలను కందలను కొందరు పంచారు పలు దేవాలయాల్లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు శివునికి పెద్ద ఎత్తున కానుకలు సమర్పించుకున్నారు పట్టు వస్త్రాలు కూడా అందించారు. ఆలయ కమిటీల ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణానికి ముత్యాల తలంబ్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్ ,భీమదేవరపల్లి మాజీ జెడ్పిటిసి వంగ రవీందర్ తోపాటు కొత్తకొండ వీరభద్ర స్వామి దేవస్థానం మాజీ కార్య నిర్వహణ అధికారి నిమ్మ సుదర్శన్ రెడ్డి దంపతులు,స్థానిక ప్రజలు తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. 43

# రుద్రకోటేశ్వర స్వామి దేవాలయంలో ఘనంగా శివపార్వతుల కళ్యాణం

## -భక్తుల శివనామస్మరణతో మార్మోగిన గ్రామాలు

**రాయపర్తి, ఫిబ్రవరి 26, ప్రజా జ్యోతి :**
అంగరంగ వైభవంగా రాయపర్తి మండల కేంద్రం లోని కాకతీయుల కాలం నాటి పురాతన శివాలయంలో రుద్రకోటేశ్వర స్వామి ఆలయంలో శివపార్వతుల కల్యాణం ఘనంగా నిర్వహించారు. శివపార్వతుల కళ్యాణానికి భక్తులు పోటెత్తారు. మహాశివరాత్రి సందర్భంగా శివాలయంలోకి వెళ్లి ప్రత్యేక పూజలు చేసి ,అభిషేకాలను నిర్వహించారు. ఆ శివయ్య దీవెనలు ప్రతి కుటుంబం లో వెల్లి



విరియాలని ఆ భగవంతున్ని మొక్కుకున్నామన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి పంచామృత అభిషేకాలు చేసి, టెంకాయలు కోట్టి ఆ భగవంతున్ని ప్రార్థించుకున్నారు

**తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.**

ఈ సందర్భంగా గ్రామాలు ఎటు చూసిన వీధులన్నీ శివనామస్మరణతో మారుమోగాయి. ఆలయంలో ఆలయ పూజారి మత్తగజం పంచాక్షరి ఆధ్వర్యంలో కల్యాణాన్ని ప్రజలు కన్నుల పండుగగా వీక్షించారు.

# పోలింగ్ సిబ్బంది, సామాగ్రి పోలింగ్ కేంద్రాలకు తరలింపు..

## -జిల్లాలో 24 పోలింగ్ సెంటర్లు.. -సిబ్బందికి సూచనలు చేసిన కలెక్టర్.

**హనుమకొండ జిల్లా ప్రతినిధి , ఫిబ్రవరి 26,ప్రజా జ్యోతి :**
స్థానిక కాకతీయ డిగ్రీ కాలేజ్ గ్రౌండ్స్ ఆవరణంలో వరంగల్ -ఖమ్మం- నల్గొండ టీచర్స్ ఎమ్మెల్సీ, మరియు మెదక్ -నిజామాబాద్ ఆదిలాబాద్- కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ మెటీరియల్ పంపిణీ ప్రక్రియను జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య పరిశీలిస్తూ, సిబ్బందికి తగు సూచనలు చేశారు . అనంతరం కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ రూట్ ఆఫీసర్లు, జోనల్ ఆఫీసర్లు ,పిఓ లు, ఏపీవోలు, మైక్రో అబ్జర్వర్స్ ఎన్నికలను సక్రమంగా ఎలాంటి పొరపాట్లు లేకుండా సజావుగా నిర్వహించాలని తెలిపారు. పోలింగ్ అనంతరం పోలింగ్ బాక్స్ లను జాగ్రత్తగా సీల్ చేయాలని సూచించారు. ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే జోనల్ అధికారిని సంప్రదించవలసిందిగా తెలియజేశారు. అనంతరం పోలింగ్ సిబ్బంది సామాగ్రిని తీసుకొని వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రానికి బస్సులలో నాలుగు రూట్లలో రూట్ ప్రకారంగా బయలుదేరారు. హనుమకొండ జిల్లా టీచర్స్ నియోజకవర్గంలో 5215 ఓటర్లు ఉన్నట్టు




అలాగే మెదక్-నిజామాబాద్- ఆదిలాబాద్- కరీంనగర్ టీచర్స్ నియోజకవర్గంలో జిల్లాకు సంబంధించి166 మంది ఓటర్లు ఉన్నారు. మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గంలో 4585 మంది ఓటర్లు ఉన్నారు. జిల్లాలో మొత్తం 24 పోలింగ్ సెంటర్లు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, హనుమకొండ ఆర్డీవో రమేష్ రాథోడ్, పరకాల ఆర్డిఓ డాక్టర్ కే. నారాయణ, తాసిల్దార్లు పాల్గొన్నారు.

# ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్ సత్య శారద

పోలింగ్ సిబ్బందితో పాటు పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన బస్సులను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సామాగ్రి పీ.ఎస్ లకు తీసుకెళ్తున్న సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే తమ దృష్టికి తేవాలని సూచించారు. కాగా, జిల్లాలో 13 పోలింగ్ కేంద్రాలలో గురువారం ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు ఓటింగ్ కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ మేరకు కలెక్టరేట్ కార్యాలయ ఆవరణల్లో బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేసి ఎన్నికల సిబ్బందికి పోలింగ్ సామాగ్రి అందించామని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి సిబ్బంది తమకు కేటాయించిన వాహనాలలో నేరుగా పోలింగ్ స్టేషన్లకు చేరుకుని పోలింగ్ ప్రక్రియ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేసుకుంటారని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ కొనసాగేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామని అన్నారు. జిల్లాలో ఉపాధ్యాయ నియోజకవర్గ ఓటర్లు 2352 మంది ఉన్నారని వివరించారు. 13 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. ఓటర్ల సంఖ్యకు



అనుగుణంగా పోలింగ్ కేంద్రాలను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఉంటుందని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు కలిగి ఉన్న వారు ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్. సంధ్యారాణి, డిఆర్ఓ విజయలక్ష్మి, సంబంధిత అధికారులు, సెక్టోరల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పశుపతినాథ్ స్వామి ఆలయంలో మాహా శివరాత్రి పర్వదినం ప్రత్యేక పూజలు

- శివుడు అభిషేక ప్రియుడు.
- జాగరణం శివరాత్రి ప్రత్యేకం..
- ఏడాదికి ఒక్కరోజైనా శివార్చన చేస్తే ముక్తి...
- ఆలయ ప్రధాన అర్చకులు సదా నిరంజన్ సిద్ధాంతి...



**ఎల్కతుర్తి ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి)**
ఎల్కతుర్తి మండలం వల్లభాపూర్ గ్రామంలో శ్రీ పశుపతినాథ్ స్వామి దేవాలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివాలయంలో మహాదేవుని శివుడు అభిషేక ప్రియుడే కాకుండా అలాగే బిల్వదళ ప్రియుడు శివుడు ఎలా పిలిచినా అనుగ్రహిస్తాడని అందుకే బోలా శంకరుడు అని పురాణాలు కూడా చెబుతున్నాయి అందుకే అభిషేకాలు బిల్వార్చనలను శివరాత్రి నాడు విధిగా చేస్తుంటారు పరమశివుడు లింగాకారంలో పుట్టినరోజు కావడం చేత శివుడికి ఇష్టమైన రోజున శివ పూజా జరపడము మంచిదని మహాశివరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా చూడముచ్చటగా అలంకరించి భక్తుల కావలసిన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు ప్రతి ఏటా మాదిరి శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా అఖండ దీపారాధన ధ్వజారోహణం పుణ్యాహవాచనం ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఉదయం 6 గంటల నుండి పూజ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి శ్రీ విఘ్నేశ్వర స్వామికి పంచామృత అభిషేకం శ్రీ గౌరీదేవి అమ్మవారికి అభిషేకము కుంకుమ పూజ నందీశ్వరునికి అభిషేక పూజ శ్రీ పశుపతినాథ్ స్వామివారికి పంచామృత సహిత రుద్రాభిషేకలు నిర్వహించారు కార్యక్రమాలకు భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకునీ తీర్త ప్రసాదాలు తీసు కున్నారు గ్రామంలో ప్రజలందరూ పాడిపంటల తో ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ సదాని రంజన్ సిద్ధాంతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పోల్నేని రామారావ్, పొనగంటి శ్రావణ్ రావ్, పోల్నేనీ



రవీందర్ రావ్, ఎర్రబెల్లి సంపత్ రావ్, రాయబరపు అనంత రాములు, అంబాల రంజిత్, అంబాలా నవీన్, సుదర్శన్, చిర్ర మహేందర్,శ్యాం సుందర్, దశ్రు, లక్కీ, తరుణ్, ఠాగూర్,భక్తులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## వైభవంగా మహాశివరాత్రి ఉత్సవాలు..



**ఆత్మకూరు, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి):**
మండల కేంద్రంతో పాటు మండలంలోని గ్రామాలలో బుధవారం మహాశివరాత్రి ఉత్సవాలు వైభవంగా జరిగాయి. మండల కేంద్రంలోని పంచకూట మహాదేవ స్వామి ఆలయంలో అభిషేకాలు అర్చనలు జరిగాయి. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. కటాక్ష పూర్ గ్రామంలోని కోటగుళ్ల ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. పెంచికలపేట గ్రామంలోని రామలింగేశ్వర స్వామి ఆలయం పెద్దాపూర్ గ్రామంలోని రామప్ప శివాలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. ఆయా గ్రామాలలో నిర్వాహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు. సీఐ సంతోష్, ఎస్ ఐ తిరుపతి బందోబస్తు నిర్వహించారు. కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి, బీజేపీ నాయకుడు కాళీ ప్రసాద్ ప్రత్యేక పూజలు చేశారు. 36

## శివరాత్రి ఉత్సవాలకు విరాళం అందించిన ఏరుకొండ రవీందర్ గౌడ్



**ఆత్మకూరు, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి):**
మండల కేంద్రంలోని పంచకుంట శివాలయంలో శివరాత్రి ఉత్సవాల నిర్వహణకు పిఏసిఎస్ మాజీ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ విరాళం అందించారు. మండల కేంద్రంలోని పంచకూట శివాలయం ఉదయం నుండి భక్తులతో కిటకిటలాడింది. శివనామ స్మరణతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాటు చేశారు. కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి బిజెపి రాష్ట్ర నాయకులు పగడాల కాళీ ప్రసాద్ శివాలయాన్ని దర్శించుకుని పూజలు చేశారు. అత్యంత భక్తి శ్రద్ధలతో భక్తులు శివాలయాన్ని దర్శించుకుని పూజ నిర్వహించారు. శివరాత్రి ఉత్సవాలకు విరాళం అందించిన ఏరుకొండ రవీందర్ గౌడ్ ఆలయ కమిటీ సభ్యులు అభినందించారు. 37

## చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం



**గణపురం ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి):**
గణపురం శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని గణపురం ఎస్ఐ రేఖ అశోక్ అన్నారు కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో శివరాత్రి జాగరణ పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ ఆయిలి మారుతి ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చలివేంద్రాన్ని ఎస్ఐ అశోక్ ప్రారంభించారు. జిల్లావ్యాప్తంగా జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అందులో భాగంగా కోటగుళ్ళు శివరాత్రి ఉత్సవాల్లో చలివేంద్రం ఏర్పాటు చేయడం పట్ల ఫౌండేషన్ సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో రేగొండ మండల ఇన్చార్జ్ ఆకుల ప్రతాప్, బీజేవైఎం నాయకులు మంద మహేష్ కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. 25

# నయనానందకరం...శివపార్వతుల కళ్యాణం

- మహాశివరాత్రి పర్వదినం
- పులకించిన భక్తజనం



**వెంకటాపురం,ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి) :**
ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో వేంచేసి ఉన్న శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు ఉదయం నుంచే స్వామివారికి మొక్కలు చెల్లించారు. నిర్వాహకులు ఆలయాన్ని విద్యుత్ దీపాలతో బహు సుందరంగా అలంకరించారు. ఆలయ ప్రాంగణంలో కళ్యాణ వేదికల వద్ద చలువ పందేళ్ళను ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం తలెత్తకుండా వసతులు కల్పించారు. బుధవారం రాత్రి శివపార్వతుల కళ్యాణం వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య మంగళ వాయిద్యాలతో భక్తజన సందోహం నడుమ అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. స్వామి వారి కళ్యాణాన్ని తిలకించడానికి పట్టణ పుర ప్రముఖులు, చుట్టుపక్కల గ్రామాల భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని నయనానందకరంగా తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి భక్తి పరవశంతో పులకించిపోయారు. శివనామస్మరణతో ఆలయ ప్రాంగణ మంతా మార్మోగుతూ భక్తులతో కళకళలాడింది. మహాదేవుని కళ్యాణం సందర్భంగా వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ బండారి కుమార్,ఎస్సై కొప్పుల తిరుపతిరావు ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సివిల్ పోలీసులు ,సిఆర్పిఎఫ్ బలగాలతో భారీ బందోబస్తు నిర్వహించారు. 29



# ఐనవోలు మల్లికార్జున స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే నాగరాజు

- పెద్ద పట్నం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**హనుమకొండ జిల్లా ప్రతినిధి : ఫిబ్రవరి 26(ప్రజాజ్యోతి):**
హనుమకొండ జిల్లా ఐనవోలు మండల పరిధిలోని ఐనవోలు మల్లికార్జున స్వామి వారిని మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన స్వామి వారి ఆశీస్సులు పొందిన వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు ఎమ్మెల్యే నాగరాజుకు ఆశీర్వచనం అందించారు. అనంతరం ఆలయ ప్రాంగణలో మహా శివరాత్రి పర్వదినం నిర్వహిస్తున్న పెద్ద పట్నం కార్యక్రమంలో పాల్గొన్నారు. తదనంతరం మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తుల కోసం చేసిన ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ పరిసర ప్రాంతాలను స్వయంగా తిరుగుతూ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మనం అందరికి అన్నదానం చేయడం ఒక గొప్ప సంప్రదాయం. భక్తులకు ఆహారం అందించడం, వారి కష్టాలను తీర్చడం మన బాధ్యత. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరి ముఖంలో చిరునవ్వు తేవాలని మనం ఇక్కడ వచ్చాం. శివరాత్రి రోజు ఒక పుణ్యకార్యంగా, అందరూ భక్తిశ్రద్ధలతో ఉండాలని,



ప్రజలు ప్రతి ఒక్కరికీ సహాయం చేయాలని కోరుకుంటున్నాం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. 48

# ఆలయంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సేవలు అమోఘం



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి):**
నగరంలోని ఏవివి కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కోడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం నగరంలోని వేయి స్తంభాల దేవాలయంలో ఏవివి కళాశాల, వాగ్దేవి ఇంజనీరింగ్ కాలేజ్, మరియు కాకతీయ యూనివర్సిటీ బయోటెక్నాలజీ లకు చెందిన 60 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఆలయంలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా క్యూలైన్లో మరియు మెడికల్ అసిస్టెన్సీ ముఖ్యంగా వాటర్ డిస్ట్రిబ్యూషన్ తదితర సేవా కార్యక్రమంలో వాలంటీర్లు పాల్గొని భక్తులను ఇటు అధికారులను మెప్పించారు. ఈ కార్యక్రమంలో పోగ్రామ్ ఇన్చార్జ్ ఏవివి కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు, కేయూ బయోటెక్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి రాధిక మరియు వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాల ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఆజం, సీనియర్ వాలంటీర్లు దేవిశ్రీ ప్రసాద్, సాత్విక్, హరిణి(ఏవివి) హర్షవర్ధన్, పూజ, సాత్విక్, రోహిత్ (వాగ్దేవి ఇంజనీరింగ్ కాలేజీ)విష్ణు,రాకీ, ప్రతాప్ మరియు పూజ (కేయూ బయోటెక్నాలజీ) తదితరులు పాల్గొన్నారు. 13

## మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ ఆత్మహత్య

- నివాళులర్పించిన ఎమ్మెల్యే నాగరాజు



**హసన్ పర్తి, ఫిబ్రవరి-26(ప్రజాజ్యోతి):**
హసన్ పర్తి మండల పరిధిలోని అర్వపల్లి గ్రామ మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆకుల అశోక్ ఆత్మహత్య చేసుకుని మరణించగా నేడు ఆయన భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మరియు వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్. 45

# మహిళల క్రీడా పోటీలు విజయవంతం చేయగలరు

## సిపిఐ 25వ వార్డ్ మహిళా నాయకురాల్లు.



**భూపాలపల్లి టౌన్ ఫిబ్రవరి 26(ప్రజాజ్యోతి):**
అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 2తేదీన స్థానిక సింగరేణి హై స్కూల్ కారల్మార్క్స్ కాలనీలో జరిగే మహిళల క్రీడా పోటీలను విజయవంతం చేయగలరని సిపిఐ 25వ వార్డ్ నాయకురాలు పల్లెల రజిత, పెద్దమామల సంధ్య కోరారు ఈ సందర్భంగా కారల్ మార్క్స్ కాలనీలో మహిళలతో కలిసి పోస్టర్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మార్చి 8వ తేదీన ప్రపంచవ్యాప్తంగా మహిళలందరూ పెద్ద ఎత్తున మహిళా దినోత్సవం జరుపుకుంటున్న తరుణంలో దాన్ని పురస్కరించుకొని స్థానిక కారల్ మార్క్స్ కాలనీలో.. మహిళలకు క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు నిత్యం అనేక పనులతో ఉండే మహిళలకు ఈ క్రీడా పోటీలు ఎంతో ఉపశమనాన్ని కలిగిస్తాయన్నారు.. ప్రపంచవ్యాప్తంగా మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో పాటు సమానంగా ఎదుగుతూ అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుస్తున్నారన్నారు.. అనేక క్రీడల్లో పురుషులతో పాటు స్త్రీలు కూడా మన దేశ ప్రతిష్టను ప్రపంచవ్యాప్తంగా తెలియజేసే విధంగా క్రీడల్లో రాణిస్తున్నారు.. అదేవిధంగా.. కారల్ మార్క్స్ కాలనీలో కూడా అనేక మంది మహిళలు ఎంతో ప్రతిభ కలిగి ఉండడం జరిగిందన్నారు కావున మహిళల్లో ఉండే ప్రతిభను వెలికి తీసేందుకు ఈ క్రీడా పోటీలు ఎంతో ఉపయోగపడతాయన్నారు కావున 25వ వార్డులో ఉండే మహిళలు ఆదివారం జరిగే క్రీడా పోటీల్లో పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పద్మక్క, గోపిరెడ్డి లావణ్య, భవాని, రోజా, నాగమణి, మానస, అనూష.. తదితరులు పాల్గొన్నారు.

# కోట గుళ్ళకు పోటెత్తిన అధికారులు భక్తజనం కొనసాగిన భక్తుల రద్దీ

**- ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి ఓఎస్ డి కిషన్, డి.ఎస్.పి సంపత్ రావు సీఐ నరేష్ కుమార్ గణపురం ఎస్ఐ అశోక్**



**గణపురం ఫిబ్రవరి 26(ప్రజాజ్యోతి):** కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోట గుళ్ళకు మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పెద్ద ఎత్తున భక్తులు ఆలయానికి పోటెత్తారు. తెల్లవారుజా మున గణపతి పూజ, అఖండ దీపారాధన తోరణ బంధనం కార్యక్రమాన్ని అర్చకులు గంగాధర్, నాగరాజు, శంకర్ లు నిర్వహించారు. అనంతరం నందీశ్వరునికి, గణపేశ్వరునికి రుద్రాభిషేకాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులతో ఆలయం కిటకిటలాడింది శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భూపాలపల్లి ఓఎస్ డి బోనాల కిషన్ దంపతులు , డి.ఎస్.పి సంపత్ రావు దంపతులు భూపాలపల్లి సీఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ గణపురం ఎస్ఐ రేఖ అశోక్ దంపతులు అభిషేకంలో పాల్గొన్నారు. శివరాత్రి జాగరణ సందర్భంగా కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేశారు.

# తాజ్ ను మించిన సితార..

**రుచికరమైన టిఫిన్స్ మిల్స్**
**గుమగుమలాడే బిర్యాని**
**మతిస్థితం లేని బిక్షాటన వ్యక్తులకు చేయూత**
**అన్నిదానాల కంటే అన్నదానం**
**గొప్పది సితార రమేష్**



**ఎల్కతుర్తి ఫిబ్రవరి 26(ప్రజాజ్యోతి):** వ్యాపారంగా అభివృద్ధి పదంగా నడుపుకోవడం కోసం చాలామంది సుందరీ కరణ అలంకరణ ఆకర్షించే విధంగా చెముకు చెముకు కలర్ ఫుల్ వెలుగులతో కస్టమర్లను ఆకర్షించుకోవడం కోసం వ్యాపారులు విభిన్నమైన రీతిలో తీర్చి దిద్దుకుంటారు కానీ ఎల్కతుర్తి మండల కేంద్రంలో తడకలతో నిర్మాణం చేసినటువంటి సితార హెూటల్ ఏసీ కంటే చల్లదనం రుచికరమైన భోజనం మీల్స్ గుమగుమలాడే బిర్యానీతో ఉదయం 7గంటల నుండి రాత్రి 10 గంటల వరకు బిజీగా కస్టమర్లతో రద్దీగా ఉండేటు వంటి సితార హెూటల్ అన్ని హెూటల్స్ కంటే ధర తక్కువతో నాణ్యమైన సర్వీసును కస్టమర్లకు అందిస్తూ ప్రశంసలు పొందుతుంది అంతేకాకుండా ఉదయం నుండి మొదలుకొని రాత్రి వేల దాకా రోడ్డు వెంట మతిస్థితం లేని వ్యక్తులు భిక్షాట చేసుకూనే వ్యక్తులు నోరు తెరిచి కొంత సహాయం చేయండి అని అడిగిన వెంటనే లేదు వెళ్ళిపో అనే సమాధానం చెప్పకుండా సహాయం చేస్తాడు హెూటల్ యజమాని సితార రమేష్ టిఫిన్స్ మిల్స్ బిర్యానీ తినడానికి వచ్చేటువంటి కొంత మంది కస్టమర్లు రోజువారీగా ఇలాంటి వ్యక్తులు సహాయం చేస్తూ వెళుతుంటే ఉంటే ఏం మిగులుతుంది మీకు అని చెప్పగా అన్ని దానాల కంటే అన్నదానం గొప్పది పదిమందికి సాయం చేస్తే ఆపద సమయంలో కష్ట కాలంలో వారికి చేసినటువంటి చేయూత ఏదో విధంగా ముక్కోటి దేవతలు ఆశీర్వాదం ఉంటూనే ఉంటుందని సమాధానం ఇస్తున్నాడు సితార రమేష్.. 41



# బుగ్గ లింగేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎంపిటిసి



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** ములుగు జిల్లా ములుగు మండలంలోని పత్తిపల్లిలో ఉన్న శ్రీ బుగ్గలింగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం పత్తిపల్లి మాజీ ఎంపీటిసి సభ్యుడు నూనావత్ మహేష్ నాయక్ కుటుంబ సమేతంగా బుగ్గ లింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు బుగ్గ లింగేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. 10

# పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న సిబ్బంది



**ఎల్కతుర్తి ఫిబ్రవరి 26(ప్రజాజ్యోతి):** నేడు జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు పోలింగ్ సిబ్బంది మండలంలోని ప్రభుత్వ పాఠశాలకు ఎన్నికల సామాగ్రితో పాటు సిబ్బంది చేరుకున్నారు. గురువారం ఎల్కతుర్తి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించనున్న ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్స్ ఓటర్లు 901 టీచర్లు ఓటర్లు 29 మంది ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు గ్రాట్యుయేట్ కి 1 సెంటర్ (ఎల్కతుర్తి హై స్కూల్ టీచర్స్ కి ఒక సెంటర్ ఎల్కతుర్తి హై స్కూల్) గ్రాడ్యుయేట్ సెంటర్లకు ఒక ( పిఓ) పోలింగ్ ఆఫీసర్ నలుగురు (ఎపిఓ) అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్లు టీచర్స్ సెంటర్ కు ఒక పిఓ, ముగ్గురు ఏ పీ ఓ లను ఎన్నికల గాను పోలింగ్ జరగనున్నట్లు మండలంలో ఓట్లు ఉన్నట్లు ఎన్నికల అధికారి తెలిపారు. ఎన్నికల పురస్కరించుకొని పోలింగ్ సిబ్బంది సామాగ్రితో చేరుకున్నారు ఎన్నికల అధికారులుగా సెక్టర్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు. 50

# శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే నాగరాజు



**-హసన్ పర్తి, ఫిబ్రవరి -26(ప్రజాజ్యోతి):** హసన్ పర్తి మండల పరిధిలోని సిద్దాపురం గ్రామ కత్తెరశాల మల్లికార్జున స్వామి దేవాలయం లో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజలు మరియు అభిషేక కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మరియు వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్. అనంతరం ఆలయ పరిసర ప్రాంతాలను సందర్శించి ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్న పట్నాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. 38

# శివనామస్మరణతో మార్మోగిన శివాలయాలు

**- వంగర శివాలయంలో మంత్రి ప్రత్యేక పూజలు**



**భిమదేవరపల్లి ఫిబ్రవరి 26(ప్రజాజ్యోతి):** . శివనామ స్మరణతో మారుమోగిన మండలంలోని శివాలయాలు. శివరాత్రి పురస్కరించుకొని మంత్రి పొన్నం ప్రభాకర్ మండలంలోని వంగర కైలాస క్షేత్ర లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంగరంగ వైభవంగా మహాశివరాత్రి వేడుకలు మండల పరిధిలోని శివాలయాలు అంగరంగ వైభవంగా ముస్తాబయ్యాయి. ఈ వేడుకలకు ఆలయాలను విద్యుత్ దీపాలు, పూలు, మామిడి తోరణాలతో సర్వ సుందరంగా అలంకరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీలు చర్యలు తీసుకున్నారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ఆలయాల వద్ద పోలీసులు సైతం తమ వంతు సహకారాన్ని అందిస్తున్నారు. ఉదయం నుంచి భక్తులు ఆలయాలకు పోటెత్తారు. దీంతో ఆలయ పరిసర ప్రాంతాలు శివ నామ స్మరణతో మారుగాయి. వంగర గ్రామంలో మహా శివరాత్రి సందర్భంగా శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్, పీవీ నరసింహారావు సోదరుడు మనోహర్ రావు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మహా శివరాత్రి పర్వదినాన అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మంచి సమృద్ధి వర్షాలతో పాడి పంటలతో రైతులు మొత్తం వ్యవస్థ అంతా సంతోషంగా ఉండలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నా అన్నారు. ఎన్నికల కోడ్ ఉంది అధికారులు బాధ్యత తీసుకొని తాగు సాగు నీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి తెలిపారు. వేసవి కాలంలో గ్రౌండ్ వాటర్ పడిపోయినప్పుడు కొంత ఇబ్బంది కర పరిస్థితులు ఉంటాయి. దానిని ఎదుర్కోవడానికి ప్రభుత్వం అన్ని రకాల ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే పంచాయతీ రాజ్ గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి సీతక్క ఎన్ని నిధులు అయినా ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. గ్రామాల్లో తాగు నీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి అని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఎన్నికల కోడ్ ఐపోగానే ప్రత్యక్షంగా గ్రామాలను సందర్శిస్తం. గ్రామాల్లో తాగు సాగు నీటికి ఇబ్బంది వస్తె జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారుల దృష్టికి మా స్థానిక నాయకులు తీసుకోవాలన్నారు. శివరాత్రి పుట అందరూ బాగుండాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నా అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు. 40



# వృద్ధురాలి హత్య కేసు నిందితులను పట్టుకున్న పోలీసులు




**చిట్యాల ఫిబ్రవరి 26(ప్రజాజ్యోతి):** టేకుమట్ల మండలం గరిమిళ్ళపల్లి గ్రామానికి చెందిన సూరపాక వీరమ్మ (75) అనే మహిళను హత్య చేసిన ఘటనలో నిందితులను పోలీసులు అరెస్టు చేసి పట్టుకున్నారు. బుధవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో సీఐ మల్లేష్ తో కలిసి భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు మాట్లాడారు. డీఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం వీరమ్మ ఈనెల 19న పరిసర గ్రామంలో చింతపండు అమ్ముతున్న క్రమంలో గ్రామానికి చెందిన బోయిని మల్లయ్య పుట్టకొక్కుల శ్రీనివాసు మద్దెల సిద్ధూ అనే ముగ్గురు వ్యక్తులు వీరమ్మ ను చెట్ల చాటుకు తీసుకెళ్లి గొంతు నులిమి చంపారు. మృతదేహాన్ని గోనే సంచులో కుక్కి పసిక మనేమ్మ అనే రైతు వ్యవసాయ బావిలో పడ వేశారు. ఈనెల 23న బావి నుండి దుర్వాసన రాగా పోలీసులకు తెలుపగా మృతదేహాన్ని బయటకు తీశారు. బోయిని మల్లయ్య అనే నిందితుడి కూతురు అనారోగ్యానికి కారణం వీరమ్మ మంత్రాలు చేస్తుందని బంధువు పుట్టకొక్కుల శ్రీనివాస్ అనే మరో నిందితుడు తెలపగా నిందితులు ఆమెను హతమార్చినట్లు పోలీసులు తెలిపారు. మృతురాలకు చెందిన నిందితుల నుండి 2 తులాల బంగారం 30 తులాల వెండి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసును ఇన్వెస్టిగేషన్ చేయడంలో చిట్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లేష్ టేకుమట్ల మండల ఎస్సై ని డీఎస్పీ అభినందించారు. మూఢనమ్మకాల పేరుతో ఇలాంటి సంఘటన చేయడం చట్టరీత్యా నేరం అని అన్నారు అనారోగ్యానికి గురి అయితే వెంటనే ఆసుపత్రికి వెళ్లి మెరుగైన చికిత్స తీసుకోవాలని డీఎస్పీ సూచించారు. 22

## మహాశివరాత్రి రోజు రామప్పకు వేలాదిగా తరలివచ్చిన భక్తులు



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**
మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా రామప్ప దేవాలయానికి బుధవారం భక్తులు వేలాదిగా తరలి వచ్చారు. రామలింగేశ్వర స్వామి దర్శనం కోసం ఒక్కసారిగా భక్తుల తాకిడి పెరగడంతో ఆలయంలో తోపులాట జరిగింది. చాలా మంది భక్తులు కింద పడ్డారు. చిన్న పిల్లలు, వృద్ధులు తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. మహాశివరాత్రి రోజు 50 వేలకు పైగా భక్తులు వస్తారని అంచనా వేసిన అధికారులు.. భక్తులను అదుపు చేసేందుకు తగ్గట్లుగా పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేయలేదని పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడ ఉన్న దేవాదాయ శాఖ సిబ్బంది భక్తులను అదుపు చేసేందుకు ప్రయత్నించినా వారి ప్రయత్నం విఫలమైంది. ఇద్దరు, ముగ్గురు మహిళా పోలీసులు కనిపించినా భక్తులను అదుపు చేయలేక పోయారు. పైఅధికారులకు ఫోన్ లో పదేపదే సమాచారం ఇచ్చినా పట్టించుకున్నట్లు కనిపించలేదు. దీంతో రామప్ప దేవాలయంలో కిటకిటలాడుతున్న భక్తులు ఆగమాగమయ్యారు. మహాశివరాత్రికి ముందు ఏర్పాట్లు ఘనంగా చేస్తామని చెప్పుకున్న అధికారులు సమయానికి చేతులెత్తేయడంతో భక్తులు పరిస్థితి ఇబ్బందికరంగా పరిణమించింది. ఇప్పటికైనా రామప్ప దేవాలయంలో దర్శనాలు తోపులాటలు లేకుండా ప్రశాంతంగా దైవదర్శనం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని భక్తులు కోరారు. 7

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య



**చిట్యాల ఫిబ్రవరి 26(ప్రజాజ్యోతి):**
మండలంలోని వెంచరామి గ్రామానికి చెందిన దాసరి రక్షిత్ కుమార్ పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన చోటుచేసుకుంది. తన తండ్రి దాసరి యుగేందర్ తెలిపిన వివరాల ప్రకారం. దాసరి రక్షిత్ కుమార్ తల్లిదండ్రులు గొడవ పడుతూ ఉండగా మనస్థాపానికి గురైన దాసరి రక్షిత్ కుమార్ మద్యం సేవించి ఇంటికి రాగా తన తండ్రి మందలించాడని 27 జనవరి 2025 రోజున ఇంట్లో గుర్తు తెలియని క్రిమిసంహారక మందు సేవించాడు గమనించిన తల్లిదండ్రులు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం ఎంజీఎం ఆసుపత్రికి తరలించి అక్కడినుండి పరకాల అనంతరం కరీంనగర్ లోని ఆసుపత్రులకు మెరుగైన వైద్యం కోసం తీసుకెళ్లి చికిత్స జరుగుతుండగా ఈనెల 25 మంగళవారం సాయంత్రం 6 గంటలకు మృతి చెందినట్లు మృతుడి తండ్రి దాసరి యుగేందర్ ఫిర్యాదు చేశారు ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జి శ్రావణ్ కుమార్ వివరించారు12

## పాము కాటుకు గురై బాలిక మృతి



**చిట్యాల, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి):**
పాము కాటుతో ఓ చిన్నారి మృతి చెందిన ఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం గిద్దెముత్తారం గ్రామంలో జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం. గ్రామానికి చెందిన కిన్నెర శిరీష రాజు దంపతులు కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. వీరికి ఒక కుమారుడు, కుమార్తె కిన్నెర కీర్తన(7) ఉన్నారు. మంగళవారం రాత్రి సమయంలో నిద్రిస్తుండగా పాము కాటుకు గురైంది. కాగా గమనించిన కుటుంబ సభ్యులు హుటా హుటిన అర్ధరాత్రి ఒంటి గంటకు మండలకేంద్రంలోని ప్రభుత్వ దవఖానకు తీసుకువెళ్ళారు .వైద్యుల సూచనల మేరకు భూపాలపల్లి ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించా రు. అక్కడి నుంచి వరంగల్ పట్టణంలోని ఎంజిఎం దవఖానకు తరలించారు. పరిస్థితి విషమించడంతో బుధవారం తెల్లవారుజామున సుమారు 4 గంటలకు చిన్నారి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. అల్లారూ ముద్దుగా పెంచుకున్న బిడ్డ కండ్లముందే కానరాని లోకానికి వెళ్లడంతో కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. 8

# సర్వం శివమయం..సకలం శివమయం

**సకల పాప విమోచనం..శివనామ స్మరణతోనే సాధ్యం**
**-మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శివలింగానికి అభిషేకం**
**-సాంబమూర్తి సామూహిక దేవాలయంలో ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించిన సిరికొండ**



**మొగుళ్లపల్లి ఫిబ్రవరి 26(ప్రజాజ్యోతి):**
సర్వం శివమయం..సకలం శివమయం, సకల పాప విమోచనం కేవలం శివనామ స్మరణతోనే సాధ్యమని శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనా చారి అన్నారు. బుధవారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆయన మొదటగా మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో ముదిరాజ్ కులస్తులు నిర్మించిన పెద్దమ్మ ఆలయాన్ని సందర్శించి మొక్కులు సమర్పించుకున్నారు. అనంతరం మండల కేంద్రంలోని సాంబమూర్తి సామూహిక దేవాలయంలో శివలిం గానికి అభిషేకం చేసి.. శివరాత్రి పర్వదినాన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు వేదమంత్రోచ్చరణాలతో ఆయనను ఆశీంర్వదించారు. అనంతరం సిరికొండ మధుసూదనా చారి మాట్లాడారు. సృష్టి, స్థితి, లయ కారుకుడైన దేవాది దేవుడైన శివుడిని అభిషేకించి. .అర్చించి పూజించడం పట్ల ప్రజల్లో సుఖసంతోషాలు వెలుగొందుతాయని, మానవుల కష్టాలను దూరం చేసే ఆ ఈశ్వరుని స్మరించడం వలన సకల కష్టాలు తొలగిపోతాయని, అభిషేక ప్రియుడైన ఆ శివున్ని ఆరాదించడం వలన అపమృత్యు దోషాలు తొలగిపోతాయని, శివ అని స్మరించడం వలన మరణ భయం దూరమవుతుందని, హిందూ సాం ప్రదాయంలోని ఎన్నో పురాణాలు మనకు ఎన్నో ఉదాహరణలు చూపిం చాయన్నారు. జగత్ కళ్యాణ కారకుడైన ఆ శివుని పూజించడం లోక కళ్యాణం కోసమేనని, ఆ శివయ్య కరుణ, కటాక్ష, కృపతో రానున్న రోజుల్లో విజయం మనదేనన్నారు. శంకర స్మరణ, ప్రజాదరణ కలిగిన ఏకైక పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు. కాగా మొగుళ్ళపల్లి మండల కేంద్రానికి విచ్చేసిన సిరికొండ మధుసూదనా చారికి సర్పంచుల ఫోరం మొగుళ్లపల్లి మండల మాజీ అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి ఘనంగా స్వాగతం పలికి.. శాలువాతో సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మొగుళ్లపల్లి టౌన్ ప్రెసిడెంట్ గుడిమల్ల రమేష్, బీఆర్ఎస్ నాయకులు చెక్క శ్రీధర్, మంద కొంరయ్య తదితరులున్నారు. 9

## హత్య చేసిన నిందితులను పట్టుకున్న పోలీసులు




**టేకుమట్ల ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి):**
టేకుమట్ల మండలం గరిమిళ్ళపల్లి గ్రామానికి చెందిన సూరపాక వీరమ్మ (75)అనే మహిళను హత్య చేసిన ఘటనలో నిందితులను పోలీసులు అరెస్టు చేసి పట్టుకున్నారు. బుధవారం చిట్యాల సిఐ మల్లేష్ తో కలిసి భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు తెలిపిన వివరాల ప్రకారం వీరమ్మ ఈనెల 19న పరిసర గ్రామంలో చింతపండు అమ్ముతున్న క్రమంలో గ్రామానికి చెందిన బోయిని మల్లయ్య, పుట్టకొక్కుల శ్రీనివాసు,మద్దెల సిద్ధూ అనే ముగ్గురు వ్యక్తులు వీరమ్మ ను చెట్ల చాటుకు తీసుకెళ్లి గొంతు నులిమి చంపారు. మృతదేహాన్ని గోనే సంచులో కుక్కి వ్యవసాయ బావిలో పడ వేశారు. ఈనెల 23న బావి నుండి దుర్వాసన రాగా పోలీసులకు తెలుపగా మృతదేహాన్ని బయటకు తీశారు. బోయిని మల్లయ్య అనే నిందితుడి కూతురు అనారోగ్యానికి కారణం వీరమ్మ మంత్రాలు చేస్తుందని బంధువు పుట్టకొక్కుల శ్రీనివాస్ అనే మరో నిందితుడు తెలపగా నిందితులు ఆమెను హతమార్చినట్లు పోలీసులు తెలిపారు. మృతురాలకు చెందిన నిందితుల నుండి 2 తులాల బంగారం,30 తులాలవెండి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసును ఇన్వెస్టిగేషన్ చేయడం లో టేకుమట్ల ఎస్సై సుధాకర్, పోలీస్ సిబ్బంది ఏ ఎస్ఐ అమరేందర్ రెడ్డి, హెచ్ సి రమేష్, మహేందర్, నాగరాజు, రంజిత్, సతీష్ లను డీఎస్పీ అభినందించారు. మూఢనమ్మకాల పేరుతో ఇలాంటి సంఘటన చేయడం చట్టరీత్యా నేరం అని డీఎస్పీ అన్నారు. 33

## రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఎస్.ఆర్. ఆర్ ప్రత్యేక పూజలు

**-భారీగా తరలివచ్చిన దినం.**
**-ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని శివయ్యకు మొక్కలు.**
**-ఆధ్యాత్మిక జీవితాన్ని మానసిక ప్రశాంతత.**



**రాయపర్తి ఫిబ్రవరి 26(ప్రజాజ్యోతి):**
వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రం కొత్త రాయపర్తి కాలనీలో బుధవారం మహాశివరాత్రి సందర్భంగాశ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు బుధవారం కాకతీయుల కాలంలో నిర్మించిన శ్రీ రామలింగేశ్వర స్వామి(శివాలయం)లో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు చేసిశివపార్వతుల కళ్యాణం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఫౌండేషన్ చైర్మన్, బి. ఆర్. ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డిరాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేందర్ రాథోడ్, ఫౌండేషన్ ప్రతినిధి ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, లేతకుల రంగా రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి ఆలయ కమిటీ చైర్మన్ బందెల బాలరాజ్,మాజీ సర్పంచ్ గారే నర్సయ్య పార్టీ ముఖ్య నాయకులు చందు రామ్, కొమ్ము రాజు, సంధి దేవేందర్ రెడ్డి, లేతకుల మహేందర్ రెడ్డి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు. 34

## బాధిత కుటుంబ సభ్యులకు బియ్యం నిత్యవసరాలు పంపిణీ చేసిన ఎస్.ఆర్.ఆర్.




**రాయపర్తి ,ఫిబ్రవరి 26(ప్రజాజ్యోతి):**
రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బుధవారం రాయపర్తి మండలం మైలారం గ్రామంలో నిరుపేద కుటుంబనికి చెందిన జక్కుల కొమురయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఈ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ ను అందించిన ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులుబి పరుపటి శ్రీనివాస్ రెడ్డిఈ సహాయన్ని వారి కుటుంబ సభ్యులకు అందించిన రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి పార్టీ ముఖ్య నాయకులు పరిపాటి రవీందర్ రెడ్డి, గబ్బేట యాకయ్య, గుడెల్లి వెంకటయ్య, సంపత్ రెడ్డి, కోలా సంపత్, పాల్గొన్నారు. 2

## కాశీ విశ్వనాథుని సేవలో చల్లా దంపతులు

**-ఐఏఎస్ లకు శుభాకాంక్షలు తెలిపిన చల్లా దంపతులు**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 26(ప్రజాజ్యోతి):**
బుధవారం మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి జ్యోతి దంపతులు వారణాసిలోని శ్రీ కాశి విశ్వనాథుని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పరకాల నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో ఐశ్వర్యాలతో ఉండాలని ఆ దేవుడిని కోరుకున్నామని తెలిపారు అనంతరం వారణాసి సబ్ కలెక్టర్ సాయి అశ్రీత్. ఐఏఎస్ మరియు ఉత్తరప్రదేశ్ సబ్ కలెక్టర్ ఇషిత కిషోర్. ఐఏఎస్ స్వామివారి సేవలో పాల్గొనగా వారికి పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా దంపతులు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. 51

# బుద్ధారంలో శివపార్వతుల కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు

**గణపురం ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి):**
భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండలం బుద్ధారం గ్రామంలోని శ్రీ పర్వతవర్ధిని రామలింగేశ్వర స్వామి వారి దేవాలయంలో నిర్వహించిన శివపార్వతుల కళ్యాణ మహోత్సవంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు - పద్మ దంపతులు పాల్గొన్నారు. అంతకుముందు ఆలయ ప్రధాన అర్చకులు శేషాచార్యులు వారి అర్చక బృందం, గ్రామస్తులు ఎమ్మెల్యే దంపతులకు పూర్ణకుంభం, మేళతాళాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గోశాల, కళ్యాణ మండపాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, శివపార్వతుల కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. శివరాత్రి పర్వదినం రోజున భక్తిశ్రద్ధలతో శివనామం జపిస్తూ, చేపట్టే ఉపవాస దీక్షలు, రాత్రి జాగరణ, పూజలు అభిషేకాలు వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజలంతా భక్తిశ్రద్ధలతో శివరాత్రి పండుగను జరుపుకోవాలని కోరారు. మహాశివుని కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఎమ్మెల్యే జీఎస్సార్



ప్రార్థించారు. అనంతరం భక్తులకు మహా అన్నప్రసాదాన్ని ఎమ్మెల్యే కొద్దిసేపు వడ్డించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో పెద్ద సంఖ్యలో బుద్దారం గ్రామస్తులు, చుట్టుపక్కల గ్రామస్తులు పాల్గొన్నార. 24

# శివలింగానికి స్వామివారి కవచం వితరణ

**రఘునాథపల్లి, ఫిబ్రవరి 26(ప్రజాజ్యోతి):**
రఘునాథపల్లి మండలం వెల్డి గ్రామంలో శ్రీరామలింగేశ్వర స్వామి వారి దేవాలయంలో ఉన్న స్వామి వారికి గ్రామానికి చెందిన పొట్లపల్లి అమరెందర్రావు చంద్రికలు వాటి విలువ రూ. 45వేల నాగాభరణభూషణం (స్వామీ వారిక వచం) వితరణ చేశారు. బుధవారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మన గ్రామంకు చెందిన శ్రీరామలింగేశ్వర స్వామికి అత్యంత ప్రీతిపాత్రమైన అలంకరణ సేవ నిమిత్తమై పంచలోహము, చేత తయారు. చేయించిన నాగాభరణభూషణం (స్వామివారికవచం) స్వామి



వారికి సమర్పించినారు. ఈకార్యక్రమంలో గ్రామస్థులు ఓరుగంటి శంకర్ లింగం శోభారాణి, మైలారపు పూర్ణచందర్ భువనేశ్వరి, లింగంపల్లి



సురేందర్ రాధా. కీర్తి వెంకటేశ్వర్లు ఉమారాణి. సింగిరెడ్డి కుమార్. శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయ పూజారి చోల్లేటి తేజ -శర్మ తదితరులు పాల్గొన్నారు. 19

# హెచ్ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు



**భీమదేవరపల్లి: ఫిబ్రవరి 26(ప్రజాజ్యోతి):**
వై ఆర్ జి కేర్ లింక్ వర్కర్ స్కీం ఆధ్వర్యంలో హెచ్ఐవి ,ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం మండలం లోని కొత్తకొండ వీరభద్ర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి వేడుకలను పురస్కరించుకొని వచ్చిన భక్తులకు వైద్య పరీక్షలు చేసుకోవాలని, అవగాహన సదస్సు నిర్వహించారు. వై ఆర్ జి కేర్ లింక్ వర్కర్స్ స్కీం ఆధ్వర్యంలో బుధవారం హెచ్ఐవి, ఎయిడ్స్, ఎస్టిఐ, టీబి పై కరపత్రాలతో వై ఆర్ జి కేర్ లింక్ వర్కర్స్ స్కీం ఎల్ డబ్ల్యూ ఎస్ లలిత ఆధ్వర్యంలో అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముల్కనూర్ వైద్య అధికారి ప్రతాప్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి హెచ్ఐవి, ఎయిడ్స్ పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మౌనిక, సూపర్వైజర్ రాజయ్య, ఏఎన్ఎం అనిత భారతి, లింక్ వర్కర్స్ స్వప్న విజయలక్ష్మి, భక్తులు తదితరులు పాల్గొన్నారు. 42

# స్వయంభు శ్రీ సోమేశ్వర ఆలయం లో ఘనంగా శివరాత్రి వేడుకలు

**- స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఇన్చార్జి హనుమాన్ల ఝాన్సీ రెడ్డి**

**పాలకుర్తి ఫిబ్రవరి 26(ప్రజాజ్యోతి):**
మండల కేంద్రంలోని స్వయంభు శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మహా శివరాత్రి వేడుకలలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి బుధవారం శ్రీ సోమేశ్వర స్వామిని దర్శించుకుని శివ లింగానికి అభిషేకాలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం జాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నియోజకవర్గ ప్రజలు భక్తి శ్రద్ధలతో ఉండాలని శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి దయతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, ఆత్మ శాంతిని పొందాలని స్వామిని కోరినట్లు తెలిపారు. శ్రీ స్వామిని దర్శనానికి వచ్చే భక్తులకు అన్నదానం చేయడం ఒక గొప్ప సంప్రదాయం అని, మహా అన్నదాన కార్యక్రమం ప్రారంభించడం



జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు గిరగారి కుమారస్వామి, మండల కార్యదర్శి బైరు భార్గవ్, నలమాస రమేష్, కమ్మగారి నాగయ్య, చిలువేరు కృష్ణమూర్తి, ఐలేష్,గాదపాక భాస్కర్, ప్రభాకర్ రెడ్డి, ఆదినారాయణ, రమేష్, వెంకన్న, మహేందర్ రెడ్డి, మండల, గ్రామ, నాయకులు తదితరులు పాల్గొన్నారు. 31

# ఎన్నికల కేంద్రాల వద్ద చేరుకున్న అధికారులు



**దేవరుప్పుల /జనగామ, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి) :**
నేడు జరగనున్న వరంగల్ - ఖమ్మం - నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు ప్రభుత్వ యంత్రాంగం సిద్ధమైంది. ఆ దిశగా దేవరుప్పుల మండలం లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలకు అధికారులు చేరుకున్నారు. ఉదయం 8 గంటల నుంచి ఎన్నికలు ఉండడంతో పటిష్ట ఏర్పాట్లు చేశామని ఎన్నికల అధికారులు, సీఐ మహేందర్ రెడ్డి తెలిపారు. ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద తాగునీరు, షామియానాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఓటర్లు సులభంగా పోలింగ్ కేంద్రం లోకి చేరుకునే విధంగా మహిళలకు, పురుషులకు వేర్వేరు గా క్యూలైన్లు ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ కు 48 గం టల ముందుగానే సైలెంట్ పిరియడ్ అమల్లోకి వస్తుందని, 144 అమల్లోకి వస్తుందని, ఆ సమయంలో ఎలాంటి ప్రచారాలూ చేయరాదని పేర్కొన్నారు. 27వ తేదీ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల పోలింగ్ ముగిసే వం-కు సైలెండ్ పిరియడ్ ఉంటుందని, ఎన్నికల అధికారులు, సీఐ మహేందర్ రెడ్డి స్పష్టం చేశారు. 15

# గట్టు మల్లన్న జాతరలో పాల్గొన్న సిరికొండ



**టేకుమట్ల ఫిబ్రవరి 26(ప్రజాజ్యోతి):**
మండలంలోని బూర్నపల్లిలో గట్టు మల్లన్న జాతరలో ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి కి బిఆర్ఎస్ నాయకులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గట్టు మల్లన్న ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని సృష్టి,స్థితి లయ,కారకుడైనా దేవాది దేవుడైన శివుడిని అభిషేకించి... ఆర్చించి పూజించడం పట్ల ప్రజలు సుఖసంతోషాలతో వెలుగొందుతాయని,జగత్ కళ్యాణ కారకుడైనా ఆ శివుని పూజించడం లోక కళ్యాణం కోసమేనాని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక విభాగ మండల అధ్యక్షులు నేరెళ్ల రామకృష్ణగౌడ్, కొలిపాక రాజయ్య, నేరెళ్ల చేరాలు, శ్రీనివాస్,కోటి,నర్సింగారావు,పాల శంకర్ తదితరులు పాల్గొన్నారు. 30

# బిఆర్ఎస్ నాయకుడిని పరామర్శించిన మధుసూదానచారి



**గణపురం ఫిబ్రవరి 26(ప్రజాజ్యోతి):**
గణపురం మండలం మైలారం గ్రామము బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బైరాగాని కుమారస్వామి ఆరోగ్యం బాగా లేక పరకాల లలిత హాస్పిటల్ చేరారు విషయం తెలిసి వెంటనే శాసన మండల ప్రతిపక్ష నేత మధుసూదన చారి పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని వారికీ ధైర్యం చెప్పారు. 27

# శివనామస్మరణతో మార్మోగిన శ్రీరాజరాజేశ్వర స్వామి దేవస్థానం



**వర్ధన్నపేట ఫిబ్రవరి 26(ప్రజాజ్యోతి):**
మహాశివరాత్రి సందర్భంగా పలు ఆలయాలలో భక్తుల రద్దీతో కిటకిటలాడాయి వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో ని ఆలయాలతో పాటు ఇల్లంద ఆకేరు ఒడ్డున ఉన్న శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం , గ్రామంలో ఉన్న రామలింగేశ్వర స్వామి ఆలయాలలో మహాశివరాత్రి సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులు ప్రత్యేకంగా జాగరణ ఉన్న భక్తులు శివనామ స్మరణతో భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్ష చేపట్టారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శివాలయాలను ప్రత్యేకత అలంకరించారు. అకేరు వాగు ఒడ్డున ఉన్న శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆలయం తో పాటు గ్రామం లోని పురాతన దేవాలయం శ్రీ రామ లింగేశ్వర స్వామి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయాల్లో బుధవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. విద్యుత్ దీపాలతో అలంక రించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా, దేవాదాయశాఖ,ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బారికేడ్లు, మంచినీటి వసతి, చలువ పందిళ్లు ఏర్పాట్లు చేశారు... 14

# డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్ దివాకర



- పోలింగ్ సామాగ్రిని సరిగా చూసుకోండి
- 6 రూట్స్ ద్వారా 9 పోలింగ్ కేంద్రాలకు చేరనున్న పోలింగ్ సామాగ్రి
- వాహనాల్లో సామగ్రితో కేంద్రాలకు వెళ్లిన సిబ్బంది
- ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్
- పోలింగ్ కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి
- ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి
- ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సామాగ్రి పంపిణీ పూర్తి

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**
వరంగల్,ఖమ్మం,నల్లగొండ ఉపాధ్యాయ నియోజక వర్గాల ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను ములుగు జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ దివాకర బుధవారం సందర్శించారు.కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో ఎన్నికల సామాగ్రి పంపిణీ తీరుతెన్నులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తాగునీటి వసతి,భోజన వసతి,షామియానాలు ఇతర అన్ని వసతులు ఏర్పాటు చేయగా,పిఓ, ఏపిఓ,ఓపీఓలతో కూడిన బృందాలన్నీ హాజరయ్యాయా లేదా అని కలెక్టర్ ఆరా తీశారు. బ్యాలెట్ పద్ధతి ద్వారా పోలింగ్ ప్రక్రియను జరిపించాల్సిన తీరు గురించి,వెంట తీసుకెళ్లాల్సిన బ్యాలెట్ పత్రాలు,పోలింగ్ సామాగ్రి గురించి ప్రయోగాత్మకంగా వివరిస్తున్న తీరును గమనించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..డిఆర్సీ సెంటర్లో ఎన్నికల విధులు నిర్వహించడానికి వచ్చిన ఏపీఓ,పిఓ,ఓపిఓ,మైక్రో అబ్జర్వర్లు, అధికారులు పోలింగ్ లో ఎలాంటి లోటు పాట్లు,గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా,లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని కలెక్టర్ హితవు పలికారు.పోలింగ్ సిబ్బందితో పాటు ఓటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన బస్సులను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సామాగ్రి పిఎస్ లకు తీసుకెళ్తున్న సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే తమ దృష్టికి తేవాలని సూచించారు .కాగా..జిల్లా లో 9 పోలింగ్ కేంద్రాలలో గురువారం ఉదయం 8 గంటల నుండి సాయం త్రం 4 గంటల వరకు ఓటింగ్ కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈమేరకు కలెక్టరేట్ కార్యాలయ ఆవరణల్లో బ్యాలెట్ బాక్సులు,పోలి ంగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేసి ఎన్నికల సిబ్బందికి పోలింగ్ సామాగ్రి అందించామని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి సిబ్బంది తమకు కేటాయించిన వాహ నాలలో నేరుగా పోలింగ్ స్టేషన్లకు చేరుకుని పోలింగ్ ప్రక్రియ నిర్వహ ణకు అవసరమైన ఏర్పాట్లు చేసుకుంటారని తెలిపారు.ప్రశాంత వాతావరణంలో పోలింగ్ కొనసాగేలా అన్ని చర్యలు తీసుకున్నామని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఉంటుందని తెలిపారు.పోలింగ్ కేంద్రంలో పిఓ,ఏపిఓ,ఇద్దరు ఓపీఓ లను నియమించామని కలెక్టర్ తెలిపారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు కలిగి ఉన్న వారు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్(రెవెన్యూ)సిహెచ్ మహేందర్ జీ,ఆర్డీఓ వెంకటేష్ ఇతర అధికారులు పాల్గొన్నారు. 18

## టాస్క్ ఫోర్స్ అధికారుల ఆకస్మిక దాడులు




**హనుమకొండ జిల్లా ప్రతినిధి : ఫిబ్రవరి 26,ప్రజా జ్యోతి.**
ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ మద్యం అమ్మకాలు జరుపుతున్న కేంద్రాలపై టాస్క్ ఫోర్స్ అధికారులు ఆకస్మిక దాడులు చేపట్టారు. హనుమకొండ కేయూసీ పోలీస్ స్టేషన్ పరిధిలో 1,08,170 రూపాయల విలువ గల మద్యాన్ని, హనుమకొండ పరిధిలోని వడ్డేపల్లి ప్రాంతంలో అక్రమంగా నిలువ ఉంచిన 1,14,390 రూపాయల మద్యాన్ని, ఎన్నికల కోడ్ వేల బెల్ట్ షాపులో అక్రమంగా నిర్వహించిన మద్యాన్ని టాస్క్ పోర్స్ అధికారులు ఆకస్మిక దాడులు జరిపి సీజ్ చేశారు. హనుమకొండ జిల్లాలోని పలు మండలాల్లో అక్రమంగా మద్యం నిర్వహించారని విశ్వసినీయమైన సమాచారం మేరకు దాడులు జరిపినట్టు టాస్క్ ఫోర్స్ ఏసిపి మధుసూదన్ తెలిపారు. ఈ దాడుల్లో ఇన్స్పెక్టర్ శ్రీధర్, టాస్క్ ఫోర్స్ బృందం పాల్గొన్నారు. 49



## మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ ఆత్మహత్య



**హసన్ పర్తి, ఫిబ్రవరి26 (ప్రజాజ్యోతి):**
హసన్ పర్తి మండల పరిధిలోని అర్వపల్లి గ్రామ మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆకుల అశోక్ ఆత్మహత్య చేసుకుని మరణించగా నేడు ఆయన భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మరియు వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్. ఎమ్మెల్యే వెంట ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. 39

# రైతులకోసం కలెక్టెట్ వరకు పాదయాత్ర చేస్తాం

- మొక్కజొన్న రైతులకు న్యాయం జరగాలి
- ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్సా నరసింహమూర్తి
- కంపెనీ ఆర్గనైజర్ల బ్యాంకు ఖాతాలను సీజ్ చేయాలి
- సిబిఐ విచారణ చేపట్టాలని డిమాండ్
- అధికార ప్రతిపక్ష పార్టీలపైన ఆగ్రహం
- ఎమ్మెల్యే పైన నిప్పులు చెరిగిన రైతులు
- పాత్రికేయుల సమావేశంలో అన్నదాతల ఆవేదన




**వెంకటాపురం,ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి) :**
ములుగు జిల్లా వెంకటాపురం మండలం బహుళ జాతి విదేశీ విత్తన ఉత్పత్తి కంపెనీలు ఒప్పంద వ్యవసాయం పేరుతో రైతులను దగా చేస్తున్నారని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి మండిపడ్డారు.బుధవారం వెంకటాపురం,వాజేడు మండలాల మొక్కజొన్న రైతులు వెంకటాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ విశ్రాంతి భవనంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.సింజెంట, హైటెక్,సీపీ లాంటి విత్తన కంపెనీలను అడ్డు పెట్టుకొని తమని లక్షల రూపాయల మేరకు మోసం చేసినట్టు రైతులు పత్రికా ముఖంగా ఆవేదన వెళ్ళండించారు.దళారులు తమ శ్రమను దోచు కుంటున్నారని,రైతుల ఉసురు తగులుతుందని అన్నారు.బాండ్ వ్యవసాయం అని మోసం చేసి నట్టు తెలిపారు. కంపెనీలతో డీలర్లు ఒప్పందం చేసుకొని రైతులను కూలీలుగా మార్చినట్టు తెలిపారు.కంపెనీ నుండి వచ్చే ప్రయోజనాలను డీలర్లే హస్తంగతం చేసుకోవడం ఏమిటని ప్రశ్నించారు.కంపెనీ అధిక ధర నిర్ణయిస్తే,డీలర్ దానిలో సగం కూడా ఇవ్వడం లేదన్నారు.ఆర్డిఓ విచారణ పూర్తిగా లోపభూయిష్టంగా ఉందన్నారు.రైతులను,కంపెనీ మేనేజర్లను,డీలర్లతో కలిపి విచారించక పోవడంలో ఏదో ఆంతర్యం ఉందని అనుమానం వ్యక్తం చేశారు.డీలర్లు ఏజెన్సీ ప్రాంత రైతులకు వ్యవసాయం చేయడం రాదని అధికారులను తప్పుత్రోవ పట్టించడం పైన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.చేనుకు చీడ పట్టినట్టు రైతుకు డీలర్ల రూపంలో చీడ పట్టిందని అన్నారు.మూడేళ్లుగా ఈ దందా జరుగుతోందని,స్థానిక ఎమ్మెల్యే స్పందించక పోవడం పైన నర్సింహా మూర్తి మండిపడ్డారు.అధికార,ప్రతి పక్ష పార్టీలను అడ్డుపెట్టుకొని డీలర్లు కోట్ల రూపాయలు సంపాదించి రాజకీయ నాయకుల అవతారం ఎత్తు తున్నారని అన్నారు.కోట్ల రూపాయల మొక్కజొన్న కుంభ కోణం పైన ప్రభుత్వం సిబిఐ విచారణకు ఆదేశించాలని రైతులు డిమాండ్ చేశారు.వ్యవసాయ మంత్రిని అడ్డు పెట్టుకొని చేస్తున్న ఆగడాలను పార్టీల పెద్దలు అడ్డుకోవాలని కోరారు. వాజేడు,వెంకటాపురం గ్రామాలకు చెందిన మొక్కజొన్న రైతులు పాల్గొన్నారు. 11

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రామప్పలో ఉచిత మినరల్ వాటర్ పంపిణీ



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**
ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలో ఉన్న రామప్ప దేవాలయ ప్రాంగణంలో భక్తులకు ములుగు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మినరల్ వాటర్ పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు.గత పది ఏండ్ల నుండి మహా శివరాత్రి సందర్భంగా రామప్ప దేవాలయానికి వచ్చే భక్తులకు గంగిశెట్టి శ్రీనివాస్ తల్లి సరస్వతి గారి జ్ఞాపకార్థం గంగిశెట్టి సత్యనారాయణ ఐరన్ మర్చంట్ సహకారంతో ములుగు లయన్స్ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో రామప్ప దేవాలయంలో మహాశివ రాత్రి సందర్భంగా వచ్చే భక్తులకు ఉచిత మినరల్ వాటర్ పంపిణీ కార్యక్రమం చేపడుతుంది.దీనిలో భాగంగా బుధవారం రామప్పలో ఉచిత మినరల్ వాటర్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా వెంకటాపూర్ మండల ఎంపిడిఓ మూడ్ రాజు,రామప్ప దేవాలయం ఈఓ బిల్లా శ్రీనివాస్ ములుగు లయన్స్ క్లబ్ సభ్యులచే ఉచిత మినరల్ వాటర్ పంపిణీ కార్యక్రమం ప్రారంభించబడింది.ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ..మహాశివ రాత్రి సందర్భంగా రామప్ప దేవాలయానికి వచ్చే భక్తులకు లయన్స్ క్లబ్ ఆఫ్ ములుగు ఉచిత మినరల్ వాటర్ పంపిణీ కార్యక్రమం చేపట్టడం చాలా మంచి కార్యక్రమం అని అభినందించారు.ఈ సందర్భంగా ములుగు లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మెరుగు రమేష్ మాట్లాడుతూ..భక్తులకు ఇలాంటి సేవచేయడం మా అదృష్టమని అన్నారు.ఈ కార్యక్రమంలో ములుగు లయన్స్ క్లబ్ సెక్రటరీ చుంచు రమేష్,కోశాధికారి సానికొమ్మ రవీందర్ రెడ్డి,లయన్ కొండి సాంబశివ,లయన్ ముక్కు సుబ్బారెడ్డి,లయన్ ఆడెపు రాజు యాదవ్,ములుగు లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. 16

# రామలింగేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి ప్రత్యేక పూజలు

**రాయపర్తి,ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి) :**
వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రం కొత్త రాయపర్తిలో కాకతీయుల కాలంలో నిర్మించిన శ్రీ రామలింగేశ్వర స్వామి ( శివాలయం )లో బుధవారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుంది అని రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బుధవారం రాత్రి 7 గంటల 30 నిమిషాలకు “శివపార్వతుల కళ్యాణం” నిర్వహించడం జరుగుతుంది. కావున ప్రతి ఒక్కరు ఆలయాన్ని దర్శించి ప్రత్యేక పూజల్లో కళ్యాణ మహొత్సవంలో పాల్గొనగలరని కోరుతున్నాము.

# రంగశాయిపేటలో ఘనంగా శివరాత్రి వేడుకలు

- భవాని శంకర దేవాలయం, రామలింగేశ్వర ఆలయంలో కన్నుల పండువగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం





**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 26(ప్రజాజ్యోతి):** పరమ శివునికి ప్రీతిపాత్రమైన మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని బుధవారం పెద్ద సంఖ్యలో భక్తులు శైవాలయాలకు తరలివెళ్ళి పూజలు అభిషేకాలు చేశారు. నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేటలో గల వడ్ల వాడ రామలింగేశ్వరాలయంలో ఆలయ పూజారులు వెలిదె ప్రదీప్ శాస్త్రి, ప్రభాకర శాస్త్రి, గంగు రాజేంద్రప్రసాద్ శర్మల చేతుల మీదుగా బుదవారం తెల్లవారుజాము నుంచే రుద్రాభిషేకం, గణపతి పూజ, పంచామృతాభిషేకములు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాత్రి శివపార్వతుల కళ్యాణ మహోత్సవం తలంబ్రాలు విశేష పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆలయ చైర్మన్ ముత్తినేని రామ మూర్తి, కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, చందా మనోహర్, దామెరకొండ కర్ణాకర్, దేవులపల్లి కుమారస్వామి, గాజె వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

**భవాని శంకరాలయంలో...**

చారిత్రక భవానీ శంకరాలయంలో శివరాత్రి సందర్భంగా ఆలయంలో బుధవారం ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు, లింగార్చన, మహన్యాసక పూర్వక రుద్రాభిషేకం, హెూమ క్రతువులు నిర్వహించారు. ఆలయ పూజారి శివప్రసాద్ శర్మ చేతుల మీదుగా కన్నుల పండుగగా శివపార్వతుల కళ్యాణోత్సవం నిర్వహించారు. భక్తులు ఉదయం నుంచి పెద్ద సంఖ్యలో పరమశివుని దర్శనానికి బారులు తీరారు. దీంతో ప్రాంగణమంతా శివనామస్మరణల తో మార్మోగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, కేడల పద్మ జనార్దన్, కొల్లూరి యోగానంద్, శ్రీపాద మనోహర్, హరిచందర్, బేల శ్యామ్, చిట్టిమల్ల నాగేశ్వర్రావు, పోడిశెట్టి హరిప్రసాద్, రాగి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**విశ్వనాధ కాలనీలో**

విశ్వనాద కాలనీలోని అభయాంజనేయ స్వామి ఆలయంలో కాలనీల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కర్నె రవీందర్ ఆధ్వర్యంలో శివరాత్రి వేడుకలు నిర్వహించారు. వేడుకల్లో కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి, పేర్న భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. శంభునిపేటలోని కార్యసిద్ధి హనుమాన్ మందిరం, గణేష్ నగర్లో లోని హనుమాన్ ఆలయం, నాయుడు పెట్రోల్ పంపు వద్ద గల వినాయక ఆలయంలో శివరాత్రి వేడుకలు కన్నుల పండుగగా నిర్వహించారు. ఉపవాస దీక్షలతో, భక్తి శ్రద్ధలతో గురువారం తెల్లవారు జామువరకు భక్తులు పరమ శివున్ని ఆరాదించారు. 32

# పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న సిబ్బంది




**భీమదేవరపల్లి ఫిబ్రవరి 26(ప్రజాజ్యోతి):** నేడు జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు పోలింగ్ సిబ్బంది మండలలోని ప్రభుత్వ పాఠశాలకు ఎన్నికల సామాగ్రితో పాటు సిబ్బంది చేరుకున్నారు. గురువారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించనున్న ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్స్ ఎన్నికల గాను పోలింగ్ జరగనున్నట్లు మండలంలో 1400 ఓట్లు ఉన్నట్లు ఎన్నికల అధికారి తెలిపారు. ఎన్నికల పురస్కరించుకొని పోలింగ్ సిబ్బంది సామాగ్రితో చేరుకున్నారు ఎన్నికల అధికారులుగా సెక్టర్ ఆఫీసర్ గా ఎల్ .పద్మ, రూట్ ఆఫీసర్ కమలహాసన్ తదితరులు పాల్గొన్నారు. 44